# Bible Stories for Children to Read and Color

# బైబిల్ కధలు- చదవండి - రంగులు వేయండి

## 28 - కనాను స్త్రీ

(THE WOMAN OF CANAAN)



సమర్పించినవారు

బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

**Bible Stories for Children to Read and Color**

## 28 - కనాను స్త్రీ

(THE WOMAN OF CANAAN)



# 28 - కనాను స్త్రీ (THE WOMAN OF CANAAN)

*మత్తయి 15:22-28*

ఈ కథ యుదులనుండి గాకుండా ఇతరదేశమునుండి వచ్చిన ఒక స్త్రీని గురించి చెప్పబడినది. ఆమె కనాను ప్రాంతమునుండి వచ్చినది. ఆమెకు జబ్బుచేసిన ఒక కుమార్తె ఉన్నది. ఆమె యేసుయొక్క సహాయమును కోరి వచ్చినది గాని శిష్యులు ఆమెను పంపివేయమని యేసుకు చెప్పినారు. అప్పుడు యేసు తాను అన్యులయొద్దకు పంపబడలేదని, ఇశ్రాయేలులో తప్పిపోయిన గొర్రెలు (యూదులు) యొద్దకే తాను పంపబడినానని ఆమెతో యేసు చెప్పెను. ఆమె యొక్క విశ్వాసమును పరీక్షించుటకే యేసు ఈ మాటలు చెప్పెను. అయితే ఆ స్త్రీ తనకు సహాయము చేయమని ప్రభువును ప్రార్థించినది. చివరకు యేసు "అమ్మా, నీవిశ్వాసము గొప్పది, నీవు కోరినది నీకు జరుగును" అని ఆమెతో చెప్పెను. ఆగడియలోనే ఆమె కుమార్తె బాగుపడినది. యేసు ఆమె విశ్వాసమును వర్ధిల్లచేయుటకు ఆమెకు ఈ పరీక్ష పెట్టినాడు. ఆమె తిరిగి తన ఇంటికి వచ్చినప్పుడు తన కుమార్తె బాగుపడి, చక్కగా తిరుగుచుండుట చూచినప్పుడు ఆ కనాను స్త్రీ ఎంతో సంతోషించి ఉండును గదా!

ప్రార్థన

మా ఆత్మ శరీరములయందు మమ్మును కాపాడమని నీకు ప్రార్థన చేస్తున్నాము మా ప్రియ ప్రభువైన యేసు! మా సమస్త జబ్బులనుండి, బాధలనుండి మమ్మును స్వస్థపరచుము. ఆమెన్

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

మత్తయి 28:18 యేసు చెప్పెను - "పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది."

## బైబిల్ లోని జీవులు

# కుక్క



కుక్క ఎంతో నమ్మకము, ఒర్పు మరియు విశ్వాసము గలిగిన జంతువు. ఇది ఎప్పుడు భోజన బల్ల దగ్గరే ఉంటూ ఆహారముకొరకు ఎదురుచూచుచుండునని మనకు తెలియును. తన యజమానునియొద్దనుండి ఆహారము వచ్చువరకు ఇది వదిలిపెట్టదు.

కనాను స్త్రీ తన కుమార్తె రోగముతో బాధపడుచుండగా ఆమె యేసు తన కుమార్తెను స్వస్థపరచగలడని గొప్ప విశ్వాసమును కలిగియున్నది. కుక్క మాదిరిగానే యేసు తన కుమార్తెను స్వస్థపరచువరకు ఆయనను గోజాడుట ఆమె మానలేదు. యేసు దగ్గరనుండి సహాయము పొందువరకు అమె అడుగుట అపలేదు. అందువలన యేసు ఆమె కుమార్తెను స్వస్థపరచెను.

# హెబ్రీ 4:14-16

14పరలోకానికి వెళ్ళిన యేసు దేవుని కుమారుడు.
ఆయనే మన ప్రధాన యాజకుడు. మనం బహిరంగంగా
అంగీకరించిన విశ్వాసాన్ని విడువకుండా దృఢంగా
ఉండాలి. 15మన ప్రధాన యాజకుడు మన బలహీన
తలను చూసి సానుభూతి చెందుతూ ఉంటాడు. ఎందు
కంటే ఆయన మనలాగే అన్ని రకాల పరీక్షలకు గురి
అయ్యాడు. కాని, ఆయన ఏ పాపమూ చెయ్యలేదు.
16అందువలన మనకు అనుగ్రహం ప్రసాదించే దేవుని
సింహాసనం దగ్గరకు విశ్వాసంతో వెళ్ళుదాం. అలా
చేస్తే మనకు అవసరమున్నప్పుడు, ఆయన దయ,
అనుగ్రహము మనకు లభిస్తాయి.

Translated by CLCI Bible College - Nidubrolu